బొమ్మరిల్లు
పబ్లికేషన్స్
ఈనెల
పుస్తకాలు

సోమరి సూరన్న

దెయ్యాలదిబ్బ

వివరాలకు :

బొమ్మరిల్లు పబ్లికేషన్స్
80, ధవలక్ష్మి కాలనీ, మద్రాసు-26.

మీరు చదివారా !

1. భోజరాజీయం కథలు
2. జంతువుల కథలు
3. పురాణ కథలు
4. సింద్‌బాద్ (రెండు భాగాలు)
5. గలివర్ (రెండు భాగాలు)
6. అల్లాఉద్దీన్ (రెండు భాగాలు)
7. మృత్యులోయ (రెండు భాగాలు)
8. అలీబాబా 40 దొంగలు
9. కుంటికోతి కథ
10. భీష్మ (రెండు భాగాలు)
11. బానిస పిల్ల
12. కీలుగుర్రం
13. బడాయి వ్యాపారి
14. గయ్యాళి ముసలిది
15. ఖలీఫాల గుప్తధనం
16. గంధర్వ కన్య
17. ఇద్దరు రాక్షసులు
18. దయ్యాలు చేసిన పెళ్ళి
19. నకిలీ ఖలీఫా
20. మాయా పిద్దుడు

ఒక్కొక్క పుస్తకం వెల : 125 పైసలు

* ఈ గుర్తుగల ఒక్కొక్క పుస్తకం వెల: 2 రూ.

బొమ్మరిల్లు పబ్లికేషన్స్

80, ధనలక్ష్మి కాలనీ, మద్రాసు-26.

బొమ్మరిల్లు


సంపాదకుడు : విజయ-బాపినీడు

ఈ నెలలో బొమ్మరిల్లు అనుబంధాన్ని ప్రత్యేకమైన పుస్తకంగా యిస్తున్నాం. అట్టమీది రంగుల బొమ్మలు. లోపల "ఖరభుడూ-శరభుడూ", "పిల్లి పిశాచం" కథలు ప్రత్యేక ఆకర్షణ. ఈ నెలలో విశేషంగా యిచ్చే వీటన్నిటితోబాటు ఆరు పజిల్స్ కూడా యిస్తున్నాం. వాటికి బహుమతులు కూడా వుంటాయి. చిన్న పుస్తకంలోని పేజీలు పదహారు నుండి ముప్పై రెండుకు పెరిగాయి.

ఇదివరకటిలా గాకుండా చిన్న పుస్తకాన్ని విడిగా తీసి చదువుకునేలా అమర్చాము.


ఈ చిన్న పుస్తకం ఎలా వుందో పాఠకులను తెలియబరచమని కోరుతున్నాం.

బొమ్మరిల్లు అనుబంధం డిసెంబర్ 1975



ఒక అరణ్యంలోని చెట్టుతొర్రలో ఖరభ శరభులనే రెండు ఉడతలు నివసిస్తూండేవి. అవి అన్నదమ్ములు. ఒకనాటి ఉదయం ఆ రెండూ చెట్టుకొమ్మల మీది నుంచి కిందికి దిగబోతుండగా, ఆకలిగొన్న గద్ద ఒకటి తప తపమని రెక్కలాడిస్తూ వాటి కేసి వచ్చింది. ఖరభశరభులు రెండూ ఒకదాన్నొకటి హెచ్చరించుకుని, "ఈ గద్ద కసాయిగాడికి చిక్కగూడదు!" అని అరుస్తూ, కొమ్మల మీద అటూ యిటూ గెంతసాగినై.

గద్ద వాటి కందక, 'గీహిహిహీ....' అంటూ వెంటబడి తరమ సాగింది. ఇక ఆ గద్దనుంచి ప్రాణాలు రక్షించుకోవటం సాధ్యంకాదనుకుని ఖరభశరభులు ఒక్క ఎగురున, "స్వామీ! స్వామీ!" అని అరుస్తూ చెట్టుకింద ధ్యానంలో



వున్న ఒక సిద్ధుడి ఒళ్లో వచ్చిపడినై.


సిద్ధుడికి ధ్యానభంగమైంది. అతడు కళ్ళు తెరచి తొడ మీద వణికిపోతూ ఉన్న ఉడతల్నీ, దాపులనే కొమ్మమీద కూర్చుని ముక్కుసాచి, రెక్కలారుస్తున్న గద్దనూ చూశాడు. తనకు మధ్యలో ధ్యానభంగం కాకుండా, అసహాయ స్థితిలో వున్న అమాయక ఉడతల్ని రక్షించాలంటే, ఆయనకు ఒక ఉపాయం తోచింది. ఆయన ఖరభశరభుల్ని ఆప్యాయంగా వెన్నుమీద చేత్తో నిమిరాడు.


మరుక్షణం ఖరభశరభులు అయిదడుగుల ఎత్తూ, యింత లావూ అయిపోయారు. వెంటనే యిద్దరూ, "జై, ఖరభా! హై, శరభా!" అంటూ రెండు బస్కీలు కొట్టి, దాపుల వున్న ఎండు కట్టెలు తీసుకుని, గద్ద మీదికి లంఘించారు.

చూస్తూండగానే తన కళ్ళ ఎదట అంత ఎత్తుపెరిగిపోయిన ఉడతల్ని చూసి, గద్ద ఠారుకుని, 'హిహీ, గిగీ....' అంటూ కొమ్మమీది నుంచి చప్పునలేచి, దూరంగా ఎగిరిపోయింది.

ఇప్పుడు ఖరభశరభులకు తమ శక్తి ఎలాంటిదో తెలిసిపోయింది. అవి రెండూ తొడలు చరుస్తూ, జబ్బలు బాదుకుంటూ, "ఓయ్ హోయ్, ఓహోయ్! అరణ్ణం మీద సవాల్! వాల్....వాల్!" అని అరుస్తూ, అరణ్యానికి అడ్డంపడి పరిగెత్తసాగినై.

అరణ్యంలో ప్రతిప్రాణికీ, మరొకప్రాణి రూపం, దాని మేతా, తిండి అలవాట్లూ తెలుసు. అంత ఎత్తుపెరిగిపోయిన ఖరభశరభుల్ని చూసి, ఇవేవో వింతప్రాణులే కాక, భయం





కర ప్రాణులు కూడా అయివుంటవనుకుని, చెట్టుమీది కోతి, చెట్టుచాటున దాగివున్న అడవి పందీ, పొదలో పొంచి కూర్చున్న పులీ— హడలుకుంటూ కాలిసత్తువ కొద్దీ అరణ్యానికి అడ్డంపడి పరిగెత్తటం ప్రారంభించినై.

ఉడతలు రెండూ యిదంతా గమనిస్తూనే వున్నై. "అరణ్యంలో మనను ఎదిరించగల ప్రాణిలేదు!" అంటూ ఖరభం మీసాలు మెలివేసింది.

"ఎదిరించటం కాదు; అలా కన్నెత్తి మనకేసి తేరిపార చూసే దమ్ముకూడా దేనికీలేదు!" అంటూ శరభం తోకను జండా కొయ్యలా పైకెత్తింది.

ఈ సంభాషణ అంతా చెట్టు చాటున ఒదిగి కూర్చుని వింటున్న సింహం, తన అర్నెల్ల కొడుకుతో, "విన్నావురా,

అబ్బీ! మనం మరొక అరణ్యానికి పురోగమించటం బావుంటుందనుకుంటాను," అన్నది


"ఛీ,ఛీ! మనపుటకేంటి, మనం ఏంటి? మనం యీ అరణ్యానికి రాజులం.... తిరోగమించటమా? ఛ,ఛ! సై అంటే ఒక పట్టు పట్టిచూస్తాను, జనకా!" అన్నది తోక అల్లల్లాడిస్తూ సింహం కుర్ర.

"తొందరపడకురా, చిన్నా! మనం సింహాలం అని చెప్పిచూద్దాం. భయపడినవో, పోయి పైన పడదాం. లేదా వెనుదిరిగి అరణ్యంలోకి పురోగమించొచ్చు!" అని సింహం చిన్నగా గర్జించింది.

ఆ గర్జన వింటూనే ఖరభం ఎగిరిగంతేసి, "ఒరే, శరభం! ఎక్కడో అడవి పిల్లి బుస్సుమంటున్నది. కట్టె ఏదీ? కర్ర



రెండవ పజిల్



ఈ వృత్తంలో చుక్కలుగా చూపించినవి నాలుగు ఇళ్లు. ఒక్కొక్కరికి ఒక్క ఇల్లు వచ్చేటట్టు వృత్తాన్ని నాలుగు సమాన భాగాలు చేయాలి. ఆకారం నిడివి ఒకేలాగుండాలంటే ఎలా?

ఎక్కడా?" అంటూ దిక్కులు చూసింది.

ఆ మాటలు వింటూనే సింహం లేచి, "ఇక లగెత్తరా, బిడ్డా! అలవికాని చోట అధికుల మనరాదు — అని మన వంశకర్తల్లో ఒకరు చెప్పారు," అంటూ పారిపోసాగింది.

సింహం, దాని పిల్లా అలా పారిపోవటం చూసి, ఖరభ శరభులు ఎక్కడ లేని ధైర్యం తెచ్చుకుని, వాటిని వెంటబడి కొంతదూరం తరిమినై. హఠాత్తుగా శరభం నేలమీద కూలబడి, "అన్నా, ఖరభా! ఆకలి, ఆకలి!" అంటూ పొట్ట పట్టుకున్నది.

ఆ సరికి ఖరభానిక్కూడా ఆకలైంది. రెండు ఉదతలూ కలిసి, తాముండే తొర్రలో దాచుకున్న కాయలూ, పళ్ళూ కోసం చెట్టు దగ్గరకు వచ్చినై. ఖరభం అలవాటు ప్రకారం

చెట్టుకొమ్మపైకి ఒక్క ఎగురు ఎగిరింది. దాని బరువుకు వెంటనే చెట్టుకొమ్మ ఫెళ ఫెళమంటూ విరిగికింద పడింది.

"అన్నా, ఖరభా! మనం మామూలు ఉడతలం కాదు: ఆ మాట గుర్తుంచుకో!" అన్నది శరభం ఆశ్చర్యపోతూ.

"ఆ మాట నిజమేరా, తమ్ముడూ! ఇదేమన్నా కొత్త ప్రమాదాలకు దారి తీయదుగదా?" అంటూ ఆలోచనలో పడింది ఖరభం.

తరవాత రెండు ఉడతలూ జాగ్రత్తగా చెట్టెక్కి, తొర్ర చేరి, లోపలవున్న పళ్ళూ కాయలూ తిన్నవి; కాని వాటి ఆకలి సగం కూడా తీరలేదు.

"శరభా! మనం నెలరోజులకు సరిపడా దాచుకున్న ఆహారం ఒక్కపూటకే చాలకుండా పోయింది. ఇప్పుడేం

మూడవ పజిల్

ఒక్కో అడుగు వేసే కొద్దీ తోక కొంచెం తగ్గుతూ వుంటుంది. ఏమిటది?



చేసేట్టు?" అన్నది ఖరభం.


"ఏం చేసేటట్టుంటిరా, అన్నా? మనం యిప్పుడు అరణ్య రాజులం. మనకిప్పుడు అడ్డేవిఁటి? ఆపేవాళ్ళెవరు? పద!" అన్నది శరభం,

వెంటనే ఉడతలు రెండూ పోయి, ఆ చుట్టు పక్కల వుండే పల్లెల్లోవాళ్ళ జొన్న చేలమీద పడి, ఎడా పెడా కంకులు విరిచి, తిన్నంత తిని, మిగతా నేలపాలు చేయ సాగినై.

ఉడత ఆకారంలో అయిదడుగుల ఎత్తున్న యీ భయంకర వింత జంతువుల్ని చూసి, పంటపొలాలకు కాపలావున్న కోయ పిల్లలు పల్లెలకు పరిగెత్తి, పెద్దవాళ్ళకు సంగతి చెప్పారు. ఆ మరుక్షణం గుండె ధైర్యం, బాణంగురి

నాల్గవ పజిల్ :

ఈ గళ్ళలో మూడు ఇంగ్లీషు అక్షరాలు ముక్కలు ముక్కలుగా చేయబడి వున్నాయి. జాగ్రత్తగా వాటిని కలిపి ఆ అక్షరాలేవో గుర్తు పడితే ఒకపేరు వస్తుంది. ఆ పేరు ఏమిటి?



వున్న యిద్దరు కోయవాళ్ళు పరుగు పరుగున వచ్చి, ఉడతలు రెంటినీ చూశారు. వాళ్ళల్లో ఒకడు బాణం ఎక్కుపెట్టి, రెండో వాడితో, "తమ్ముడూ, లచ్మనా! ఇవేవో తెగబలిసిన ఎలుంగుడ్డుల్లా వున్నై. గూడేల పక్కన తిరగనియ్యటం ప్రమాదం," అన్నాడు.

ఆ మాటలు వింటూనే, ఉడతలు రెండూ ఆశ్చర్యపోతూ, "మేమా? ఎలుగ్గొడ్లమా? ఛీ,ఛీ!" అన్నవి.

ఇంతలో బాణం ఒకటి రివ్వుమంటూ వచ్చి, ఖరభుడి ప్రక్కగా దూసుకుపోయి, వెనుక వున్న చెట్టు బోదెకు ఠకీమంటూ గుచ్చుకున్నది. ఆ దెబ్బతో ఉడతలు రెండూ ఎగిరి గంతేసి, కాలిబలం కొద్దీ తాముండే చెట్టుకేసి పరిగెత్త సాగినై. కోయవాళ్ళు బాణాలు విడుస్తూ వెంటబడ్డారు.

ఖరభశరభులు రెండూ పోయి, "స్వామీ! స్వామీ!


రక్షించు,'' అంటూ ధ్యానంలో వున్న సిద్ధుడి ఒడిలో పడినై.

సిద్ధుడికి ధ్యానభంగమైంది. అతడు కళ్ళు తెరచి, తన తొడమీద వణికి పోతూవున్న ఉడతల్ని, పరుగెత్తుకువస్తూన్న కోయవాళ్ళనూ చూశాడు. ఆయన ఆప్యాయంగా ఖరభ శరభుల వెన్నుమీద చేత్తో నిమిరాడు. మరుక్షణం అవి రెండూ, మామూలు ఉడతలంత చిన్నవై పోయి, తుర్రు మంటూ చెట్టు తొర్రలోకి పోయి కూర్చున్నవి.

కోయ వాళ్ళిద్దరూ ఎక్కడలేని ఆశ్చర్యంతో కళ్లు నలుపుకుని, ఖరభశరభుల కోసం చుట్టూ కలయచూడ సాగారు. ఉడతలు రెండూ తొర్రముందు కూర్చుని, "మేమిక్కడే వున్నాం. కిస్‌కిస్! చాతైతే పట్టుకోండి. కిస్‌కిస్!" అంటూ వాళ్ళను వెక్కిరించ సాగినై. *



ఐదవ పజిల్




ఇక్కడ గీతల మధ్యవున్న చుక్కల పక్కన కొన్ని అక్షరాలున్నాయి. వాటిని ఒక క్రమంలో పెట్టి చదివితే ఒక వాక్యం తయారవుతుంది. ఆ వాక్యం ఏది?

ఆరవ పజిల్

9	8
1	5
7	3
2	4

ఇక్కడ ఎనిమిది బ్లాకులున్నాయి. మొదటి వరస లోని నాలుగు బ్లాకుల మొత్తం 19. రెండవ వరస లోని నాలుగు బ్లాకుల మొత్తం 20. ఈ బ్లాకుల్ని కావలసినట్టు మార్చుకుని రెండు వరసల్లోని మొత్తాలు సమానంగా వచ్చేటట్టు చేయాలి. ఎలా?



గెలవండి!
బొమ్మరిల్లు
పజిల్స్

ఇంతకు ముందు పేజీల్లో మొత్తం ఆరు పజిల్సు యిచ్చాము. ఎప్పటిలాగానే పాఠకులు వీటికి సమాధానాలు వ్రాసి పంపగోరుతున్నాం.

మొదటి బహుమతి : **300-00**

రెండవ బహుమతి : **200-00**

మూడవ బహుమతి : **100-00**

ఆల్ కరెక్టుగా వ్రాసినవారికి, ఒక తప్పుతో వ్రాసిన వారికి, రెండు తప్పులతో వ్రాసిన వారికి బహుమతులుంటాయి.

పాఠకులు ఎప్పటిలాగానే ఉత్సాహంగా పజిల్స్‌లో పాల్గొంటారని నమ్ముతున్నాం.

పజిల్స్ సమాధానాలు మా ఆఫీసుకు చేరాల్సిన ఆఖరు తేదీ : 5-12-1975

BOMMARILLU (p)
80, Dhanalakhmi Colony,
MADRAS-26.



MKB

పిల్లి - పిశాచం

ఒక పట్టణంలోని వీధి చివరి ఒక ఇరుకు గొందిలో (సందులో) మూడు పిల్లులు నివసిస్తూండేవి. వాటిలో ఒకటి కుంటిది. మరొకటి మెల్లకంటిది. మూడవది తెలివితేటలూ, బలమేగాక, బాగాజిత్తులు నేర్చినది. దానిపేరు చండరవం. కుంటీ, మెల్ల పిల్లులకు అది నాయకుడు.

చండరవం కోపం వచ్చిగానీ, సంతోషం కలిగిగానీ గొంతెత్తి కేకపెడితే, ఆ చుట్టు ప్రక్కల ఇళ్ళల్లోని చిన్న పిల్లలు దడుచుకునే





వాళ్ళు;ఇతర సందు గొందుల్లో వున్న పిల్లులూ, కుక్కలూ హడలెత్తి పోయేవి.

ఒకనాటి రాత్రి యీ మూడు పిల్లులూ, ఒక పాడుబడ్డయింట్లో సుఖంగా నిద్రపోతుండగా, గొందిలో వున్న చెత్తడబ్బా వైపునుంచి డబడబ మనే పెద్ద ధ్వనులూ, మూలుగులూ వినిపించాయి. కుంటిపిల్లి ముందుగా నిద్రమేల్కొని, మెల్లకంటి పిల్లిని తట్టిలేపుతూ, "ఒరే, మెల్లకన్నూ! గొందిలో ఆ గొడవేమిటో విన్నావా? చెత్తడబ్బాకు ప్రాణంవచ్చినట్టుంది," అన్నది.

మెల్లకంటి పిల్లి ఒకసారి కళ్ళు నలుపుకొని, చుట్టూ కలయ జూసి, "చెత్తడబ్బాకు ప్రాణంరావటం కాదు. అందులో వాళ్ళూ వీళ్ళూ పడేసిన రొట్టెముక్కలకోసం, బొమికలకోసం పరాయి గొందుల్లోని పిల్లులు వచ్చిపడి పోట్లాడుకుంటున్నట్టున్నది," అన్నది.

"ఇది మన గొంది! మన అనుమతి లేకుండా పరాయి పిల్లులూ, కుక్కలూ కాలు పెట్టరాదు. చందరవాన్ని నిద్రలేపు! పోయి చీల్చి


చెండాడేద్దాం," అన్నది కుంటిపిల్లి.

గొందిలో డబ్బామోతలూ, పక్కన కుంటి, మెల్ల పిల్లుల మాటలతో చండరవానికి నిద్రాభంగమై, అది కళ్ళు తెరిచి, తన నేస్తాలను సంగతేమని అడిగింది.

కుంటి, మెల్ల పిల్లులు దానికి సంగతి చెప్పి, "నువ్వు ఇప్పుడే పోయి ఆ చెత్తడబ్బా గొడవేమిటో చూసి, ఆ పరాయి పిల్లుల్ని, కుక్కల్ని తరిమి రాకపోతే మాకు నిద్రపట్టదు సరికదా, భయంతో ప్రాణాలే ఎగిరిపోవచ్చు!" అన్నవి.

"ఛీ! ఛీ! ఎలాంటి పిరికి పిల్లులతో నే స్నేహం కట్టాను!" అని చండవరం పెద్దగా ఓసారి తిట్టుకుని, కోపంతో పళ్ళు కొరుకుతూ గొందిలోని చెత్తడబ్బా దగ్గరకు పరిగెత్తిపోయింది.

చెత్తడబ్బా నేలమీద అడ్డంగా పడివున్నది. లోపలినుంచి మూలుగులు వినిపిస్తున్నవి. చండవరం దాని కేసి ఓ క్షణకాలం కోపంగా చూసి, పట్టరాని కోపంతో గట్టిగా ఒక్క తన్ను తన్నింది.





డబ్బా దొర్లుకుంటూ పోసాగింది. లోపలినుంచి, "అయ్యో, భూకంపం!" అన్న కేకలూ, "తుఫాను గాలి!" అన్న అరుపులూ, రాసాగినై.

చండరవం ఆ అరుపులు వింటూనే, "ఛీ! ఇది శునక భాష! లోపల వున్న ఊరకుక్క వెధవల్లారా, బయటకు రండి! ఆజ్ఞాపిస్తున్నది, చండరవం! ఈ గొంది హక్కుదారు, సర్వాధికారి," అంటూ కేక పెట్టింది.

ఆ వెంటనే రెండు పెద్దకుక్కలు చెత్తడబ్బాలో నుంచి బయటకి వస్తూ,"ఆ మాట్లాడేది, చండవరమా? మేం. ఊర కుక్కలంకాదు. వేట కుక్కలం," అన్నవి.

చండవరం, ఆ కుక్కల్ని చూసి నిలువెల్లా ఆశ్చర్యపోతూ, "ఎవరూ? హైదరూ, టిప్పూనా? మీకీ గొందిలోకి రావలసిన అవసరం ఏం కలిగింది? పైగా ఆ చెత్తడబ్బాలో పడుకోటం ఏమిటి? హాయిగా మీ ఊళ్లో, యజమాని జమీందారు గారి పడకగదిలోనే నిద్రపోవచ్చునే."






అన్నది.

ఆ మాటలకు టిప్పు, కుయ్యోమంటూ మూలిగి, "మేం వేట కుక్కల స్థానంనుంచి కాపలా కుక్కల స్థాయికి దిగజారాం. మా యజమాని మమ్మల్నిమధ్య ఆయన పళ్ళతోటలకు కాపలా పెట్టాడు. అక్కడ...."

టిప్పు అలా చెబుతూండగానే హైదర్‌దాన్ని గట్టిగా కసురుకుని, "మనిద్దర్లో నాయకుణ్ణి నేను, చెప్పవలసింది నేను!" అని చందరవం భుజం మీద ముందు కాళ్ళు రెండూ వేసి, "నేస్తం, చందరవం! ఇవి కాళ్ళు కాదు, చేతులనుకో! ఆ పళ్ళతోటలో ఏవో ఘోర పిశాచులు చేరినై. అవి రాత్రనక, పగలనక చెట్లమీది పండ్లతో మా తలల్నీ, వీపుల్నీ ఎడా పెడా బాదేస్తున్నాయి." అన్నది కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ.

"మీకు దయ్యాల్లో, పిశాచాల్లో నమ్మకం వున్నదన్నమాట! ఆశ్చర్యం. అందుకని మీరు ఉన్న వూరు వదిలి, యీ గొందిలోని చెత్త డబ్బాలో వచ్చి దాక్కున్నారా? ఛీ, ఛీ!" అన్నది చందరవం.



"నీ ధైర్యం, అమోఘమైన తెలివితేటలూ మాకు తెలుసుకదా! అందుకని నీకోసమే యిక్కడకి వచ్చాం. ఆ పిశాచాల్నుంచి నువ్వు మమ్మల్ని కాపాడాలి," అన్నది టిప్పు.

"నాయకుణ్ణి నేను, మాట్లాడవలసింది నేను!" అని హైదర్, టిప్పును గట్టిగా కోప్పడి, "నేస్తం, చందరవం! టిప్పు చెప్పిందే, నేనూ చెపుతున్నాను." అన్నది,

చందరవం కొంచెంసేపు ఆలోచించి, "నేస్తాలూ, నేను దయ్యాల పోతును కాను. అయినా, మీరనే ఆ పిశాచాల సంగతేదో తేల్చగలననే అనుకుంటున్నాను. పదండి!" అన్నది.

మూడూ కలిసి బయలుదేర బోయేంతలో, అక్కడికి గుడ్డీ, మెల్లా పిల్లులు రెండూ పరిగెత్తుకుంటూ వచ్చి, హైదర్, టిప్పుల్ని చూసి ఆశ్చర్యపోతూ, "అరె, మీరా ఆ చెత్త డబ్బాలో చేరి అంత గొడవా చేసింది! జమీందారు దగ్గిర, మహారాజుల్లా బ్రతికే మీకు, చెత్త డబ్బాలో వాళ్ళూ వీళ్ళూ వదిలిన ఎంగిలి మెతుకులు తినే ఖర్మ ఎందుకు

పట్టింది?" అని అడిగినై.


"ఊర పిశాచాలు! ఊరపిశాచాలు!" అన్నది టిప్పు.


"నువ్వు నోరు మూసుకో. నాయకుణ్ణి నేను చెప్పాలి! ఊరపిశాచాలు. ఊర పిశాచాలు." అన్నది హైదర్.

ఈ జవాబుకు మరింత ఆశ్చర్యపోతున్న గుడ్డి. మెల్ల పిల్లులకు చండరవం సంగతి సందర్భాలు చెప్పి. "ఆ ఊర పిశాచాలను హతం చెయ్యటానికి యిప్పుడే బయలుదేరి పోతున్నాను. నేను తిరిగి వచ్చే వరకూ. ఈ గొందిలోకి పరాయి పిల్లులూ, కుక్కలూ రాకుండా కాపలా కాసేపని మీది!" అన్నది.

"పరాయి జీవాలు యీ గొందిలోకి రావటమే? పీకలు కొరికి. ప్రాణాలు తీసి అలా పాతిపెట్టేయమూ!" అన్నవి గుడ్డి మెల్ల పిల్లులు.

చండరవం వాటిని మెచ్చుకుని హైదర్, టిప్పులతో కలిసి వాటి ఊరుచేరేసరికి తూర్పు తెల్లనవుతున్నది. ముందు నడుస్తున్న టిప్పు, తాము కాపలాకాసే పళ్ళతోటను. చండరవానికి చూపుతూ, "ఇదే మా






యజమాని పళ్ళతోట. ఇందులో బత్తాలూ, నారింజా, జామా ...." అంటూ చెపుతున్నంతలో, ఒక జామ పండు రివ్వుమంటూ వచ్చి హైదర్ తలకు టపీమంటూ తగిలింది.

హైదర్ ఆ దెబ్బకు కుయ్యోమంటూ ఎగిరి ఒక గంతువేసి "నేస్తం, చండరవం! ఇదీ ఆ పిశాచాలవరస." అన్నది.

చండరవం కిందపడిన జామ పండును తివి చూసి, "ఇది పిశాచాలు తిన్న పండులా లేదు. మామూలుగానే వుంది. అయినా, నాకు ముందే చెప్పినట్టు పిశాచాల్లో దయ్యాల్లోనూ నమ్మకం లేదు." అన్నది.

చండరవం మాట ముగించే లోపలే యీసారి ఒక బత్తాయి పండు దాని తల మీద ఠకీమంటూ వచ్చి పడింది. ఆ దెబ్బకు చండరవం దిమ్మెరబోయి కింద పడి లేచి, "ఈ పిశాచేదో బాగా గురి నేర్చిన పిశాచి మీరిక్కడే ఉండండి. అది ఏ చెట్టుమీద వున్నదో చూసి సాధ్యమైతే ప్రాణాలతో పట్టుకు వస్తాను." అన్నది.

ఇంతలో మరొక జామపండు రివ్వుమంటూ వచ్చి టిప్పు



నడుంమీద తగిలింది. ఆ దెబ్బకు టిప్పు బోర్లపడి లేస్తూ, "నేస్తం, చండవరం! మిత్రులకోసం నువ్వు చేస్తున్న త్యాగం అపూర్వం. ఒక వేళ నువ్వా పిశాచం చేతుల్లో ప్రాణాలు కోల్పోతే, జమీందారు గారితో చెప్పి, నీ అంత్యక్రియలు ఘనంగా చేయిస్తాం. ఊరు మధ్య నీ కాంస్య విగ్రహం కూడా వేయించేలా ప్రయత్నిస్తాం," అన్నది.

"ఛీ, నాయకుణ్ణి నేను మాట్లాడాలి, నువ్వు నోరు మూసుకో!" అంటూ హైదర్, టిప్పుని కోప్పడి, "టిప్పు చెప్పిందే నేనూ చెప్పదలిచాను. నీకు తప్పక ఊరు మధ్యలో కాంస్య విగ్రహం వేయిస్తాం." అన్నది.

చండవరం యీ మాటలేవీ వినిపించు కోవటంలేదు. అంత గురిగా పళ్ళను విసరగలిగిన పిశాచం ఏ జాతిదై వుంటుందా అని అది ఆలోచిస్తూంది. అలా ఆలోచిస్తూ అది తోటలోకి పోయేసరికి, ఒక నారింజచెట్టు మీది ఆకులూ, కొమ్మలూ కదిలినై. మరుక్షణం ఒక నారింజపండు చండరవానికి అంతదూరంలో వచ్చి పడింది.



"పిశాచీ యీ గురితప్పింది!" అనుకుంటూ చండవరం నారింజ చెట్టుమీదికి గబగబా పాకిపోయింది. దాని కొమ్మల్లో చండరవానికి ఒక కోతి కనిపించింది. కోతి మరొక చెట్టు మీదికి గెంతే లోపలే చండరవం దాని తోకపట్టుకుని గుంజి, "ఒరే, ఊర పిశాచీ! క్షణంలోనే, నీ గొంతు కొరికి చంపబోతున్నాను." అన్నది.

కోతి, చండరవం పట్టునుంచి తోకను విడిపించుకునేందుకు అటూ యిటూ గింజుకుంటూ, "నేను ఊర పిశాచిని కాను. కోతిని-సర్కస్ కోతిని!" అన్నది.

"అలా చెప్పు! అందువల్లనే పళ్ళను అంత గురిగా విసరగలుగుతున్నావురా, నిన్ను హైదర్, టిప్పులకు ఆహారంగా వేస్తాను," అంటూ చండరవం కోతి మెడ పట్టుకుని లాక్కు వచ్చి, హైదర్, టిప్పుల ముందు నిలబెట్టింది.

ప్రాణభయంతో గడగడ లాడుతున్న కోతిని చూపి, "ఇదా,

మేలుజాతి వేటకుక్కలమైన మమ్మల్ని హడలెత్తించింది?" అన్నది టిప్పు.

"నేనూ, అమాటే అనబోతున్నాను." అన్నది హైదర్.


"ఇది సర్కస్‌కోతి. తినదలిస్తే తినండి. కాని, కోతిమాంసం విషతుల్యమని తెలిసిన వారంటారు." అన్నది చండరవం.

"ఛీ, ఛీ! కోతి మాంసంతో పోలిస్తే విషం, అమృతం!" అన్నది టిప్పు.

"నేనూ అనేదదే! యీదుష్టకోతిని చంపి అలా పూడ్చిపెడతాను." అంటూ హైదర్, సర్కస్ కోతి మీదికి దూకబోయింది.

చండరవం, హైదర్‌కు అడ్డుపడి కోతితో. "నువ్వు సర్కస్ కోతివైతే, ఈ పళ్ళతోటలో చేరి, యీ కోతిచేష్టలెందుకు చేస్తున్నావు?" అని అడిగింది.

"మా సర్కస్ కంపెనీ వాళ్లు, యీ దాపులనున్న మరో పట్ట




ణానికి పోతూంటగా, దారితప్పి నేనీ పళ్ళతోటలో చేరాను," అన్నది సర్కస్ కోతి.

చండరవం పొట్ట చెక్కలయేలా నవ్వి, "ఇక్కడ చేరి యీ సర్కస్ ప్రారంభించావన్న మాట! సరే, నేనుండే పట్టణానికి ఒక కొత్త సర్కస్ కంపెనీ వచ్చింది. బహుశా నువ్వా కంపెనీ దానివే నేమో! తీసుకు పొమ్మంటావా?" అని అడిగింది.


"నీకు పుణ్యం వుంటుంది, తీసుకుపో. ఈ వేటకుక్కల పొట్టల్లో చేరేకన్నా ఏ సర్కస్ కంపెనీ అయినా మేలే!" అన్నది కోతి కళ్ళనీళ్ల తుడుచుకుంటూ.

చండరవం, హైదర్, టిప్పులను ఒప్పించి, సర్కస్ కోతి కోరగా, దాని భుజాల మీదఎక్కి పట్టణం కేసి బయలుదేరింది.



బొమ్మ — నవంబరు నెల పజిల్స్ సమాధానాలు

మొదటి పజిల్ సమాధానం: బొమ్మలో చూపిన రీతిగా సమానంగా భూమిని పంచుకుని, సమానంగా దారులు తయారు చేసుకున్నారు.

రెండవ పజిల్ సమాధానం: మొగది(H.M.V. అంటే His Masters Voice కదా! అందుచేత.)

మూడవ పజిల్ సమాధానం: బల్లదగ్గర ఉత్తర దిశలో కూర్చున్న వ్యక్తి (N) నారాయణ్ వర్మ. అతని భార్యకి తండ్రి తూర్పు దిశలో (E) పవన్‌కిశోర్. నారాయణ్ వర్మ దక్షిణ దిశలో (S) సుశీలా వర్మ. నారాయణ్ వర్మ అక్క పడమర దిశలో (W)శారదా కిషోర్. నారాయణ వర్మ పవన్ కిషోర్ కుమార్తెని వివాహం చేసుకున్నాడు. తర్వాత, పవన్ కిషోర్ మొదటి భార్య చనిపోగా నారాయణ్ వర్మ యొక్క అక్క (శారదావర్మ)ని వివాహం చేసుకున్నాడు. అందుచేత ఆమె శారదా కిషోర్ అయ్యింది.

క్రిందటి సంచికలోని ప్రశ్నలకి సమాధానం: 1. వర్మ అక్క నారాయణ్‌కి కుడివైపు కూర్చుంది. ఆమె పూర్తి పేరు శారదాకిషోర్ 2. నారాయణ్ శారదా సవతికుమార్తె (అనగా పవన్ కిషోర్ కుమార్తె)కు ఎదురుగా కూర్చున్నాడు. శారద సవతి కుమార్తె పూర్తి పేరు సుశీలా వర్మ. 3. శారదా కిషోర్ 4. నారాయణ్ వర్మ 5. పవన్ కిషోర్ 6. నారాయణ్ వర్మ 7. సుశీల వర్మ 8. శారదా కిషోర్ 9. శారదావర్మ 10. సుశీలా కిషోర్.


నాల్గవ పజిల్ సమాధానం: భూమి. (నాలుగు కొమ్మలంటే తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిశలు. మూడుపువ్వులంటే గ్రీష్మ, వర్ష, హేమంత ఋతువులు, రెండు కాయలంటే సూర్య చంద్రులు.)

ఐదవ పజిల్ సమాధానం: బొమ్మలోని ముక్కోణాలు 46.

ఆరవ పజిల్ సమాధానం: FEDLAR


ఏడవ పజిల్ సమాధానం: కాకి.

ఎనిమిదవ పజిల్ సమాధానం: బొమ్మలో చూపినట్లు షరతులు అతిక్ర

మించకుండా వృత్తములో అంకెలను వింపవచ్చు.

తొమ్మిదవ పజిల్ సమాధానం: బొమ్మను యీ విధంగా గీయవచ్చును.



పదవ పజిల్ సమాధానం: ఈ రోజుల్లో 'చుక్కల్ని చూసుకుంటూ ధరలు పైకి పోతున్నాయి.

పదకొండవ పజిల్ సమాధానం:

ప్రశ్నలో యిచ్చినట్లుగా బొమ్మ గియ్యటం అసాధ్యం.

పన్నెండవ పజిల్ సమాధానం: 1. రక్కసి 2. రథం 3. రమణి 4. రవి 5. రతీకళయుడు 6. రత్నము 7. 'ర' అక్షరము 8. రథసారథి 9. రహదారి.

'అక్టోబరు' నెల పజిల్సు విజేతలు

ఆల్ కరెక్టుగా వ్రాసినవారు

1. శ్రీరామచంద్రమూర్తి, ఏలూరు 2. బి. ఆదిలక్ష్మి, హైదరాబాదు 3. ఆర్. ప్రకాశరావు, తెనాలి 4. యం. సుబ్రహ్మణ్యం, గుంటూరు 5. డి. నారాయణ, బాపట్ల

వీరికి ఒక్కొక్కరికి రూ 120/-చొ॥న పంపగలం.

ఒక తప్పుతో వ్రాసినవారు

1. యం. వేరేశ్వరరావు, పోలంపాడు ప్రాజెక్టు 2. డి. రామమోహనరావు, రాజమండ్రి 3. కె. శ్రీనివాస్, తెనాలి 4. జి. చంద్రరావు, గుంటూరు 5. పి. రాజా, తెనాలి 6. కె. ఆర్. మూర్తి, బాపట్ల 7. ఆర్. రామారావు, విశాఖపట్నం 8. బి. నారాయణరావు, గోపాలపట్నం 9. కె. విశ్వనాథం, గుంటూరు 10. బి. ఆర్. కృష్ణ, నెల్లూరు 11. వి. రామారావు, గుడివాడ 12. వై శ్రీనివాసరావు, విజయవాడ 13. యం. బుల్లెయ్య, విజయవాడ 14. వై. రాములు, గుంతకల్లు 15. బి. రాజా, శ్రీకాకుళం 16. పి. ఆదినారాయణ, కడప 17. పి. మూర్తిరాజా, అనంతపురం 18. కె. యస్. ప్రసాద్, తుని 19. వై. నారాయణమూర్తి, మద్రాసు 20. ఎ. శివశంకరం, రామచంద్రపురం 21. వి. సూరిబాబు, కంచరపాలెం 22. వై. బి. ఆర్. మూర్తి, రాజమండ్రి 23. కె. వి. నాయుడు, అమలాపురం 24. ఆర్. మోహనరావు, అమలాపురం 25. పి. రామచంద్రుడు, కైకలూరు 26. ఆర్. వేదవల్లి, హైదరాబాదు 27. యస్. సురేష్‌కుమార్, సికిందరాబాదు 28. వై. నరేంద్ర, రాజమండ్రి 29. యస్. ప్రభాకరరావు, చిడదవోలు 30. కె. ఆర్. లక్ష్మి, సీతంపేట.

యీ ముప్పైమందికి ఒక్కొక్కరికి రూ 10-00 చొ॥న పంపగలం.

రెండు తప్పులతో వ్రాసినవారు

1. పి. దొరసామి, చిత్తూరు 2. వై. వి. ప్రభాకర్, ప్రొద్దుటూరు 3. పి. మురళీరాజా, చిత్తూరు 4. ఎ.బి. ఆంజనేయులునాయుడు, చిత్తూరు 5 యం. డి. ఇస్మాయిల్, గుంటూరు 6 డి. ఉమాలక్ష్మి, గుంటూరు 7 జి. వి. సుబ్రహ్మణ్యం, పోలంపాడు ప్రాజెక్టు 8 వి. సుబ్బవరసింహులు, వందవరం 9 వై. కొండప్ప, ప్రొద్దుటూరు 10. యం. యం. రాజకుమార్, పోరుమామిళ్ళ 11 యం. రామచంద్రారెడ్డి, చిత్తూరు 12 పి. విజయానందరాజా, నాపాడ 13 టి. విజయచంద్ర, హనుమకొండ 14 వి. రామలక్ష్మి, హైదరాబాదు 15 యస్. వాసుదేవరావు, కంబకాయ 16 యం. డి. మజ్‌హర్‌హలీ, మిట్టూరు 17 సౌమ్య, గుంటూరు 18 బి. గోళ, హైదరాబాదు 19 పి. పావయ్య, అంబకాయ 20 యస్. సీతాంజోగలక్ష్మి, విశాఖపట్నం 21 అబ్దుల్‌గని, మిట్టూరు 22 కె. శంకరరావు, విజయవాడ 23 ఆర్. ప్రసాదరావు, వరంగల్ 24 యం. సుపీర్, భీమవరం 25 డి. సంజీవరావు, గుంటూరు 26 యస్. నిర్మల, ఖమ్మం 27 యస్. బాలాజీ, అల్లిపురం 28 బి. రామనారాయణరావు, విశాఖపట్నం 29 సుదర్శన్, పోలంపాడు ప్రాజెక్టు 30 వి. రాములు, గుంటూరు 31 పి. శ్రీరాములు, తెనాలి 32 కె. నాయుడు, గుంటూరు 33 జి. మూర్తి, బాపట్ల 34 కె. శ్రీనివాసరావు, తెనాలి 35 బి. ఆదినారాయణరెడ్డి, నెల్లూరు 36 వై. చంద్రరావు, విశాఖ 37 బి. మోహనరావు, నెల్లూరు 38 డి. సుభద్ర, హైదరాబాదు 39 కె. నాగభూషణం, తెనాలి 40 యం. నాయుడు, శ్రీకాకుళం 41 జి. కలపతిరావు, అవనిగడ్డ 42 పి. జగదీష్, చోడవరం 43 బి. మణి, నెల్లూరు 44 డి. ప్రసాదరావు, తుని

45 వై. భర 46 యం. భాస్కర్రావు. గుంటూరు 47 యస్. ప్రకాశరావు. విజయవాడ 48 యం. మోహన్‌సరా... 49 ఆర్. కె. జయరాం, గోకవరం 50 టి. ఆర్. మూర్తి, నూజివీడు 51 టి. కామేశ్వర్రావు. గుంటూరు 52 బి. కాశీప్రసాదరావు, తెనాలి 53 వై. రామచంద్రరావు. మండపేట 54 ఆర్. రాజ్యలక్ష్మి, ఏలూరు 55 డి. రామారావు. తెనాలి 56 పి. నారాయణ, గుంటూరు 57 పి. హెచ్. ప్రకాశరావు. హైదరాబాదు 58. ఆర్. ఈశ్వరి. విజయవాడ 59 బి. నారాయణరావు. గుంటూరు 60 యం. కృష్ణమూర్తి. రాజమండ్రి 61 పి. రామారావు, విశాఖపట్నం 62 జి. రాఘవులు, నెల్లూరు 63 కె. రామానుజులు, గూడూరు 64 బి. మోహనకుమార్, బెంగుళూరు 65 ఆర్. పి. రాజా. శ్రీకాకుళం 66 కె. మోహన్. పార్వతీపురం 67 జి. శ్రీనివాస్, అనకాపల్లి 68 టి. కృష్ణకుమార్. విశాఖపట్నం 69 జి. రామారావు. తుని 70 వి. కృష్ణప్రసాద్. అలమంద 71 వై. భాస్కర్రావు. నెల్లూరు 72 కె. ఆదినారాయణ, గుంటూరు 73 వై. వి. హరనాథ్. ఆదోని 74 జి. లక్ష్మి, గుంటూరు 75 వై. రాజకుమారి. నెల్లూరు 76 యం. యస్. రాజా. గుంతకల్లు 77 కె. ఆర్. నాయుడు. విజయనగరం 78 బి. ప్రకాశరావు. నెల్లూరు 79 కె. భోగయ్య. పెంటపాడు 80 బి. భాగ్యలక్ష్మి. శ్రీరామపురం.

ఈ 80 మందికి ఒక్కొక్కరికి 2-50 రూ॥ చొప్పున పంపగలం.

అక్టోబరు పజిల్ విజేతాలు మూడు తప్పులతో వ్రాసినవారు.

మూడు తప్పులతో వ్రాసినవారు

1 కోదండరావు. విశాఖపట్నం 2 యస్. వి. ఆర్. రాజేశ్వరి 3. యస్. సుందరశర్మ. పి. టి. యం. 4 జి. ఎ. వినయకుమార్. నంద్యాల 5 బి. శ్రీధర్. కొవ్వూరు 6 కె. శారద. హైదరాబాదు 7 పి. తిరుమలరావు. తిరుపతి 8 ఆర్. ప్రకాశరావు. విశాఖపట్నం 9 కె. రవికుమార్ చెబ్రోలు 10 పి. సీతారామయ్య. విజయవాడ 11 ఎ. కృష్ణప్ప. దొంకరాయి 12 షషాద్ మురాద్. కడప 13 ఎ. నారాయణ్. కడప 14 యం. పాపారావు. వేమూరు 15 కె. ప్రభాకరరెడ్డి. చెన్నపాడు 16 పి. సత్యప్రకాశరావు. పార్వతీపురం 17 ఎ. యస్. ఆర్. సత్యనారాయణమూర్తి. అర్తతీగల 18 యం. యీశ్వరమ్మ. కోనయగారిపల్లె 19 ఐ. శ్రీరామమూర్తి. తోపేరు 20 జి. వి. నాగభూషణి. నరసన్నపేట 21 పి. శివశంకర్. గోపారపట్నం 22 ఎ. రంగస్వామి. రాజమండ్రి 23 టి. సత్యవతి. కాకినాడ 24 యస్. బలరామకృష్ణ. పెద్దాపురం 25 వి. నారాయణ. కడప 26 టి. హెచ్. బాబు. కడప 27 యం. రాజకుమార్. బూరుగుగుంట 28 వి. యస్. యస్. వి. రావు. కడప 29 డి. వి. సత్యనారాయణమూర్తి. తణుకు 30 వి. కృష్ణవేణి. చిత్తూరు 31 ఆర్. ఉమాచంద్రరాజు. కొత్తపూడి 32 పి. బన్ని. తిరుపతి 33 యస్. రాజనర్స్. కల్యాణ్ ఖాన్ 34 పి. జయభారతి. అనకాపల్లి 35 కె. హనుమంతరావు. సిర్పూర్ కగాజ్ నగర్ 36 పి. సిద్దయ్య. పోచంపాడు ప్రాజెక్టు 37 బి. వి. రావు. విజయవాడ 38 యస్. వి. ఆర్. సుందరరావు. విశాఖపట్నం 39 కె. రాజీవలోచన. వెందుగంపెల్లె 40 బి. చిట్టిదాస్. కర్నూలు 41 పి. బాబూరావు. ముకిపాలు 42 కె. పవనకుమారి. వేములవాడ 43 ఎ. లక్ష్మి. తణుకు 44 పి. సన్యాసిరావు. గుణదల 45 యం. ఉషారాణి. సికింద్రాబాదు 46 యస్. ఆర్. జగదీష్. ఆదోని 47 బి. మంగ. తిమ్మరాజుపేట 48 యవ్. ఆర్. ప్రసాద్. చిత్తూరు 49 యస్. చంద్రశేఖర్. చిత్తూరు 50 యం. రాఘవేంద్రరావు. శ్రీనగర్ 51 బి. దేవదాస్. కర్నూలు 52 బి. పద్మావతి. సింహాద్రిపురం 53 పి. వి. యీశ్వరసత్యకుమార్. మునగపాక 54 విద్య. విశాఖపట్నం 55 కె. వి. రమణమూర్తి. కాకినాడ 56 కె. చిట్టిసుబ్బాయమ్మ. కాకినాడ 57 టి. ఎ. రామమోహన్. శ్రీకాకుళం 58 కె. మోహనరావు. హైదరాబాదు 59 యం. రామచంద్రరావు. కిసానునగర్ 60 జి. వెంకటరమణారావు. పిఠాపురం 61 పి. వెంకటసుబ్బారెడ్డి. కొత్తపాలెం 62 యస్. కుమార్. కాకినాడ 63 కె అన్నపూర్ణ. దేవరపల్లి 64 యస్. రఘునాథ్. మచిలీపట్నం 65 యస్. బి. నరసరెడ్డి. ఆలూరు 66 యం. రామకోటి. పులిజాల 67 డి. ఆదినారాయణ, రాజాపురం 68 యస్. రాధ పాల్వంచ 69 ఎ. రామకృష్ణారెడ్డి. చిన్నగంజాం 70 బి. నాగరాజు. అంబాజీహరి 71 పి. బాబులురెడ్డి. విద్యానగర్ 72 సుదర్శని. పోచంపాడు ప్రాజెక్టు 73 వి. మునిచంద్రనాయుడు. కీనతంపల్లి 74 కె. సత్యనారాయణబుజ్జి. గిద్దలూరు 75 యం. శ్రీరామచంద్రమూర్తి. బాపట్ల 76 పి. నాయుడు. రాజమండ్రి 77 కె. భాస్కర్రావు. తెనాలి 78 జి. రాఘవులు. గుంటూరు 79 డి. లక్ష్మి. కాకినాడ 80 కె. సీత. గుడివాడ.

వీరికి డిశెంబరు బొమ్మరిల్లు పంపబడును.

నాలుగు తప్పులతో వ్రాసినవారు

1 బి. శ్రీరాములు. కొలనుపాక 2 పి. శ్రీనివాసరావు. శ్రీశైలం ప్రాజెక్టు 3 కె. ప్రవీణకుమార్. ఏడునూతుల 4 వి. వి. ఆర్. ఎన్. కృష్ణ. సూజిపీడు 5 ఎ. ఏడుకొండలు. హైదరాబాదు 6 షేక్ ఖాదర్ వల్లి. కతేవరం 7 టి. జి. విజయభాస్కర్. ఆదోని 8 పి. యస్. రాజులు. సికిందరాబాదు 9 యం. వెంచురాణి. దుగ్గిరాల 10 యస్. మేరీమార్గరెట్. తెనాలి 11 దేవరాజు. పోరుమామిళ్ళ 12 ఎ. సత్యనారాయణ. అనుమర్లపూడి 13 యస్. యస్. యస్. నిర్మలకుమార్. ఎల్లందు 14 బి. జగన్మోహనరావు. విజయవాడ 15 కె. సీతారామరాజు. భీమవరం 16 యమ్. రాధికారాణి. కాకినాడ 17 కె. నరేంద్ర. కొత్తపాలెం 18 ఎ. కాశీవిశ్వనాథం. వల్ల్పూర్ 19 కె. రంగాచారి. ఏడునూతల 20 కె శ్రీమన్. దొంకరాయి 21 యన్. సాయికృష్ణప్రసాద్. హైదరాబాదు 22 టి. సదాశివరెడ్డి. పోచంరెడ్డిపల్లి 23 యం. త్రినాధరావు. శ్రీకాకుళం 24 ఇ. కుటుంబరావు. అమలాపురం 25 బి. జీవన్. కల్లడి 26 వై. రాములు. అప్పాయపాలెం 27 యన్. రమణారావు. ఖమ్మం 28 వి. రాజశేఖరరెడ్డి. తిరుపతి 29. దేవమణి. హైదరాబాదు 30 యు. బి. యస్. పి. సారధి. విశాఖపట్నం 31 జి. నళిని. చిత్తూరు 32 ఆర్. వి. రమణమూర్తి. రాజమండ్రి 33 కె. రంగారావు. తాడేపల్లి 34 పి. వి. కామేశ్వర్రావు. విజయవాడ 35 పి. పద్మ

కుమారి, విజయవాడ 36 బి. వి. ఆర్. సత్యవతిదేవి, ఉన్నవ 37 యం. [illegible] మ్మర్ల 38 వి. హెచ్. హేమలత, కారుగోరుమిల్లి 39 పి. దమయంతి, ఒంగోలు 40 పి. ధనంజయ. [illegible] 41 ఎ. వసంతనాయుడు, చెక్కలి 42 ఎల్. వెంకటరావు, సికింద్రాబాదు 43 జి. రాజారాంబాబు, గుంతకల్లు 44 యం. జయదేవి, సికింద్రాబాదు 45 యం స్వరూపరాణి, హైదరాబాదు 46 యస్. కె. షరీఫ్‌సాహేబ్, కొత్తపాలెం 47 యస్. కె. రిజాక్ 48 జి. రాధమ్మ, గొల్లపాలెం 49. బి. వి. దేవి, పేరాల 50 జి. తిరుపతిరావు, పిఠాపురం 51 కె. శ్రీమురళీకృష్ణ. ప్రసాద్ రాజమండ్రి 52 వై. సుబ్బయ్య. మార్కాపురం 53 రామలింగాచారి, సామర్లకోట. 54 డి. శ్రీనివాస నాయుడు, మండపేట 55 పి. జనార్ధనరావు, కొత్తూరు 56 టి. శ్రీనివాసరెడ్డి, సేవామందిరం 57 కె. కృష్ణమూర్తి తిరుపతి 58 కె. వెంకటేష్, తుని 59 వి. తేజోరూపిణి, గుంటూరు 60 కె. సుగుణాదేవి, గుంటూరు 61 యం. రాజేశ్వరి, సికింద్రాబాదు 62 ఎ. చంద్రశేఖరశర్మ, భువనేశ్వర్ 63 ఎ. వెంకన్న, మామిళ్ళగూడ 64 యస్. అనూరాధ, ఉరవకొండ 65 కె. వెంకటరెడ్డి, కారుమంచి 66 బి. రంగప్ప, చిన్నహుల్తూరు 67 యం. అప్పారావు, హైదరాబాదు 68 ఎ. మోహనరెడ్డి, కల్లడి 69 పి. జయరామయ్య. ముత్తుకూరు 70 పి. సుందరశ్రీనివాసరావు. రామచంద్రపురం 71 ఎ. గోపీచంద్, రామకృష్ణాపురం 72 పి. హెచ్. శోభాలత, వికారాబాద్ 73 యస్. వి. అశోక్, హైదరాబాద్ 74 బి. జగన్నాధరావు. అనంతపురం 75 డి. ఆదిలక్ష్మి. రాజాపురం 76 కె. నల్లమరెడ్డి. నడిమదొడ్డి 77 జి. యస్. ఆర్. మూర్తి. విశాఖపట్నం 78 యస్. నిరంజనకుమార్. వాల్తేరు 79 ఎ. బసవాచారి. కొత్తగొండపల్లి 80 ఇ. వేణుగోపాల్. బెల్లంపల్లి, 81 పి. శేషరాయి. కడప 82 జి. రామలింగారెడ్డి, కారుమంచి 83 పి. కృష్ణ. అమలాపురం 84 ఇ. మమన్‌బాబు. అనంతపురం 85 కె. బి. నాగేశ్వరరావు. గుంటూరు 86 కె. సుశీల దేవి, హైదరాబాదు 87 బి. జె. సత్యరాజు. పెనుకొండ 88 వి. ప్రవీణ్‌కుమార్, హనుమకొండ 89 కె. వి. రామారావు. కర్నూలు 90 టి. పుష్పవతమ్మ. మదనపల్లి 91 యం. బాలకృష్ణయ్య. చిప్పిడు 92 శేయర్పి. కొత్తపాలెం 93 కె. డి. విద్. ప్రొద్దుటూరు 94 కె. వి. సుధాకరరావు. కర్నూలు 95 కె. నాగేంద్ర. హిందుపూరు 96 బి. సీతారామమూర్తి. జగతి 97 అద్దిరామకృష్ణ. కనిగిరి 98 జి. పాపారావు. తణుకు 99 వి. పి. నాయుడు. కిమ్మి 100 పి. నారాయణరావు. శ్రీశైలండాప్.

101 కళ్యాణమూర్తి. కొత్తగొండపల్లి 102 టి. ధనలక్ష్మి. శ్రీకాకుళం 103 కె. యం. స్వామి. కర్నూలు 104 బి. మధుసూదనరావు. కర్నూలు 105 జి. కృష్ణమూర్తి. హైదరాబాదు 106 యస్. రామిరెడ్డి. విజయవాడ 107 పి. యస్. యస్. మూర్తి. తిమరాం 108 జె. నాగేశ్వరరావు. ఏలూరు 109 చలజావిశైలజ. గుంటూరు 110 కె. పైడయ్య. కత్తిపూడి 111 యల్. ఫణికుమార్. సమిశ్రగూడెం 112 ఐ. జయానందం. నెల్లూరు 113 పి. పున్నాజీ. విశాఖపట్నం 114 బి. వి. యస్. రాజు. సాలూరు 115 డి సత్యనారాయణ. గండలగూడెం 116 బి. దత్తయ్య. హైదరాబాదు 117 కె వెంకటరమణ. పేలేరు 118 యం. మల్లికార్జునరావు. సికిందరాబాదు 119 డి. ఆదిశేషయ్య. అనంతపురం 120 పి. వి. సాంబశివరావు. మాచర్ల 121 జె. లక్ష్మి. తెనాలి 122 వై. శంకరరెడ్డి. చిడిగిద 123 ఎ. ఆర్. హనుమంతరావు. అడ్డతీగెల 124 కె. దోరమ్మ. గొల్లపాలెం 125 ఆర్. వి. సాగర్. పూండ్ల 126 జి. రాజకిషోర్‌బాబు. కడప 127 యల్. నారాయణ. ఉరవకొండ 128 ఆర్. మల్లికార్జున్. సికిందరాబాదు 129 యం. మొయినుద్దీన. హైదరాబాదు 130 ఎ. రఘుప్రసాద్. హైదరాబాదు 131 యం. రామచందర్. హైదరాబాద్ 132 డి. నారాయణ. మదనపల్లి 133 బి. రామలక్ష్మి. షాద్‌నగర్ 134 పి. యల్. యతిరాజులు. చిత్తూరు 135 కె. సుదర్శనమయ్య. ఆళ్ళగడ్డ 136 యం. నారాయణ. రామకృష్ణాపురం 137 పి. నరసింహారావు. ఘట్‌కేసర్ 138 యం. కొండలరావు. జోలపుట్ 139 పి. లింగం. సికిందరాబాదు 140 వై. గోపీనాద్. విజయవాడ 141 ఆర్. శ్రీనాథ్. కడప 142 యస్. నారాయణ. గుంటూరు 143 వి. జగన్నాధరావు. కంచరపాలెం 144 బి. ప్రసాద్. అనంతపురం 145 రత్న. గుంటూరు 146 బి. ప్రసాదరావు. ఏలూరు 147 కె. కమలాకరరావు. గుణదల 148 యం. రమాదేవి. బ్రాహ్మణపల్లి 149 కె. యీశ్వరరావు. విశాఖ 150 బి. సూర్యనారాయణ. జగతి 151 ఎ. శ్రీరామకృష్ణారావు. అనపర్తి 152 జె. వీరభద్రశాస్త్రి. గుంటూరు 153 ఎన్. వి. రవిశేఖర్. ఏలూరు 154 పి. పి. రమేష్‌కుమార్. మూలపేట 155 యం. సీతారామచౌదరి. వడిపూడి 156 జి. వి. సత్యనారాయణ. రం. రెడ్డాపురం 157 టి. ఉమాపతి. వేములవాడ 158 ఎ. రాజేశ్వరరావు. సిరిసిల్ల 159 బి. వి. సుబ్రహ్మణ్యం. తెనాలి 160 టి. ఆంజనేయులు. హైదరాబాదు 161 వి. పద్మావతి. బొద్దులూరుపాడు 162 జి. కొండయ్యనాయుడు. కూచవరివల్లె 163 హమీన్‌బిన్‌మహమ్మద్. బనగానిపల్లె 164 జి. సుజాత. కడప 165 కె. పార్వతీశం శ్రీకాకుళం 166 జె. విజయలక్ష్మిజ్ఞానేశ్వరీ. రౌతులపూడి 167 జి. విజయకుమార్. గుంతకల్లు 168 కె. గరుడప్ప. పి. టి. యం. 169 పి. గుహుండు. వంకాయలపాడు 170 పి. యస్. వి. భార్గవి. ఒంగోలు 171 యల్. సావిత్రమ్మ. జోలపుట్ 172 ఐ. ఎ. పి. యస్. మూర్తి. పవపర్తి 173 బాలసరస్వతి. జాలపుట్ 174 యం. సరజయ్య. రామకృష్ణాపురం 175 వి. సుబ్బలక్ష్మి. దారంది 176 బి. మహాదేవరావు. పూర్ణ 177 ఎ. ప్రకాశరావు. మునగపాక 178 యస్. వరదరాజా. శ్రీకాకుళం 179 టి. మురళీకృష్ణ. నరసరావుపేట 180 టి. వసుమతి. నరసరావుపేట 181 యం. యస్. పటమట 182 పి. జగన్నాదరావు. పిడపర్తి 183 యం. సత్యనారాయణ. గుంటూరు 184 యం. రాజేషం. బ్రాహ్మనపల్లి 185 ఎ. వెంకటేశ్వరరావు. కైకరం 186 జి. ఆదినారాయణ. బొలిమెరపల్లి

Edited and Published by Vijaya-Bapineedu. 80. Dhanalaxmi Colony. Madras-600 026. Phone: 422233 and Printed by N. Navinchandran at S. R. Offset Art Printers, Madras-21. Phone: 552462.